COMMUNITY HEALTH C
LIBRARY
AND
DOCUMENTATION
BANGALORE


# హోమియో జ్యోతి

(వైద్య విషయ త్రైమాసిక పత్రిక)

సంపుటి: 1 | 26 జనవరి 73 | సంచిక: 1

HOMOEO JYOTHI

Quarterly



సాలు చందా: రూ. 2-50 | విడిప్రతి: 0-75

BAHOLA

THE NAME THAT STANDS FOR

* PURITY

** QUALITY

*** DEPENDABILITY

**YOU CAN TRUST 'BAHOLA' PRODUCTS**

Sole Distributors for
Andhra Pradesh:

Registerd BAHOLA Mark

**BAHOLA PHARMACEUTICALS**

27-1-24, ELURU ROAD
VIJAYAWADA-2
(Phone: 75704)

*HEAD OFFICE:*
BAHOLA SALES, INC.
"HOMEO HOUSE"
KUMBAKONAM

*BRANCHES AT:*
MADURAI
&
COIMBATORE

సమః సమేన
శమయతి

# హోమియో జ్యోతి

వైద్య విషయక త్రైమాసిక పత్రిక

సంపాదకులు:

డా॥ యం. విద్యాసాగర్, డా॥ కె ఎం. భూమా

సంపుటి 1 | 26 జనవరి 1973 | సంచిక 1

## స్వ విషయము

పాఠక మహాశయులకు నమస్కారములు।

హోమియోపతి ఒక మహాసముద్రము. ఎన్నెన్ని గ్రంథములు చదివినను, సంపూర్ణ జ్ఞాన సముపార్జనమున అది తక్కువె. హోమియోపతి యందు ఎందరెందరో ప్రముఖ వైద్యులచే, వారి అనుభవ సారములు ప్రచురింపబడినవి. అట్టి గ్రంథములన్నియూ మానవ కళ్యాణ కారణములై, హోమియో వైద్యులకు, వారి వైద్యసేవయందు చేదోడు అవుతున్న విషయమును మేము వేరుగా చెప్పనవసరము లేదు.

ఏ శాస్త్రమైనను మారుతున్న ప్రపంచముతో ఆధునిక రీతులను సంతరించుకొంటు, అభివృద్ధి పథంలో ఆధునాతన పద్ధతులలో ప్రజ్వరిల్ల వలసినదే. అటులనే హోమియోపతి శాస్త్రమును ప్రముఖ వైద్యులయొక్క నిత్యపరిశోధనలతో హోమియోపతి విధాన ప్రథమ సూత్రములపై దినదినాభివృద్ధి గాంచు చున్నది. నిత్య పరిశోధనల సారము, వైద్యుల యొక్క నిత్యానుభవములు ఒక సంపుటిలోనో, ఒక పుస్తక రూపములోనో వెలువడినంతనె వాటికి పూర్ణ విరామము పెట్టలేము. అందుచే నిత్యానుభవములను ఎప్పటికప్పుడు ఒక నిర్ణీత సమయమున ప్రచురించుటకై మేము ఈ త్రైమాసిక పత్రికను ప్రచురించు చున్నాము.

ఇప్పుడు ప్రస్తుతము మన రాష్ట్రమున నడచుచున్న తెలుగు పత్రిక ఒకటియును లేదు. అందుచే శాస్త్రవిషయములను కొన్నింటిని ప్రచురించుటకును, పై చెప్పిన విధముగా వైద్యవరుల అనుభవములను ప్రచురించుటకును. మేము ఈ "హోమియో జ్యోతి" ని రూపొందించు చున్నాము. కావున మీరందరు సర్వదా సహాయ సహకారములను అందచేయుచు హోమియో వైద్య విధాన వ్యాప్తిలో మాతో సహకరించ గలరని కోరుచున్నాము.

మీ యొక్క అమూల్యమైన అభిప్రాయములను, సలహాలను ఎప్పటికప్పుడు తెలియచేయుచు పత్రికను రూపొందించుటలో సహాయ పడగలందులకు కోరుచున్నాము.

విన్నపములతో

మీ సంపాదకులు_

## *Message*

**Dr. JUGAL KISHORE** B.Sc., D M.S.,
HONY. HOM. PHYSICIAN TO THE PRESIDENT OF INDIA

Phone: 618827
86-GOLF LINKS
NEW DELHI-3

My dear Dr. K. M. Bhuma, 15th January, 1971.

Thank you very much for your letter No. S. J. 1/71-72 dated 9-1-71.

I am very happy to know that you are adding one more quarterly journal to the Homeopathic world. I am sure it is going to fulfil the great need of the people in your region. There is still a great scope for the right type of Homoeopathic journal and I am sure that you will maintain high standard of journalism and bring out something which will be wanted and respected by the Homoeopathic profession. Please accept my heartiest congratulations on this project and I wish you a great success.

With best of regards,

Yours sincerely,
(Dr. JUGAL KISHORE)

Dr. K. M. Bhuma,
15/735, Ramannapet Street,
Warangal-2 (A. P.)

# ఆశీస్సులు

Dear డా. విద్యాసాగర్ జీ! నమస్సులు.

క్షేమం,

వైద్య విజ్ఞానముతో విజయవంతముగా విలసిల్లు "హోమియో జ్యోతి"కి నా స్వాగతము.

దేశమంతా శరవేగప్రగతిన ఘన కీర్తి నందుటకు "హోమియో జ్యోతికి" నా ఆశీస్సులు.

– సత్యం

## "జయ్! హోమియో జ్యోతి!"

జయ్ హోమియో జ్యోతి!
జయ్ దివ్య జ్యోతి!!!..................... జయ్

వికసింపు హోమియో విజ్ఞానప్రీతి!
వదిలింపు పీడిత-ప్రజ వ్యాధి భీతి!!....... జయ్.

కాకతీయ సంఘ కీర్తి
దేశమంత ప్రబలు రీతి,
సాగుము శరవేగ ప్రగతి
అందుకొనుము జగత్ ఖ్యాతి!............జయ్.

ఖమ్మం.

డాక్టర్. హరి సత్యం

# జోహారు!

జోహారు శ్రీ హానిమన్।
జోహారు మా హానిమన్॥
జోహారు, జోహారు, శామ్యూల్ హానిమన్!..........జోహారు
నవవైద్య విజ్ఞాన నేతా।
సారూప్య విద్యా విధాతా॥
నీ నవ్య హోమియోపతీ!
వైద్య రంగానికే మేలి జోతి॥..................జోహారు
హే! పరమాణౌషధ సిద్ధాంతి!
మాకు ప్రాప్తించె ఆరోగ్యకాంతి।...................
జే జగత్కల్యాణ మూర్తీ!
బహు యుగాలు నిల్చు నీ కీర్తి॥।..................జోహారు

ఖమ్మం.

డా. హరి సత్యం

# మహర్షి శామ్యూల్ హానిమన్

(జీవిత విశేషాలు)

రచన:- డాక్టర్. హరి సత్యం.
(హోమియో సేవక్)

---

జర్మనీ దేశంలో క్రిస్టోఫ్ హానిమన్ అనే చిత్రకారుడుండేవాడు. అతని కుమారుని పేరు క్రిష్టియన్ గోటిఫ్రైడ్ హానిమన్. ఆయన మెసేన్ పట్టణంలో, పోర్సిలెన్ అనే "కార్ఖానా"లో ప్రముఖ చిత్రకారుడు. వర్ణచిత్ర లేఖన గురించిన ప్రబంధము వ్రాసిన ప్రఖ్యాత చిత్రకళా పండితుడు గూడా. ఈయన భార్య జోనా క్రిస్టియానా స్ప్రయస్ ఈ పుణ్యదంపతులకే జగత్కల్యాణమూర్తి శామ్యూల్ క్రిష్టియన్ ఫెడరిక్ హానిమన్ 1755వ సంవత్సరంలో ఏప్రిల్ 10వ తేదీన జన్మించారు.

ప్రాథమిక విద్య ఇంటివద్ద తల్లిదండ్రులవద్దనే నేర్చుకుంటూ పన్నెండేండ్ల వయసు వచ్చేటప్పటికే గ్రీకు భాషలో గొప్ప పాండిత్యమార్జించారు హనిమన్.

పిరు, నిరాడంబరంగా, ధర్మనియమంగా, పరోపకారిగా జీవిస్తుండే, తన తండ్రినే అనుసరించడానికి నిశ్చయించుకున్నారు. ఏ విషయమైనా స్వయంగా పరిశీలించనిదే నమ్మకూడదని తండ్రి ఆదేశం పొందారు.

చదువులందు అత్యంతాసక్తితో శక్తికి మించిన పరిశ్రమ చేస్తూండడంతో, అధికశ్రమ, నిద్రాభంగమువల్ల శామ్యూల్ ఆరోగ్యం చెడుతుందనే విచారంతో, పెందరాళే నిద్రపోవడానికి తండ్రి ఆజ్ఞాపిస్తూండేవారు. కాని శామ్యూల్‌కు చదువు మీది మక్కువ నిద్రపోనిచ్చేదికాక, ఇంట్లో ఏదో ఒక మూలన కొవ్వొత్తులు దాచి పెట్టుకొని వాటి స్వల్పమైన వెలుగుతో తండ్రికి తెలియని రీతిగా చదువులు సాగిస్తూ వుండే వారు

శామ్యూల్ హానిమన్ పన్నెండేళ్లప్రాయంలో స్థానిక ప్రిన్సెస్ పాఠశాల్లో తన అసామాన్యమైన భాషా ప్రజ్ఞతో– తన యెడల కన్న కొడుకు యందుండు ప్రత్యేక ప్రేమాదరంతో వ్యవహరించే ప్రధానోపాధ్యాయుడు మాజిస్టర్ ముల్లర్‌కు– పాఠాలు బోధించడానికి సహకరిస్తుండేవారు తోటి విద్యార్థి బృందంలోనేకాక ఉపాధ్యాయుల్లో గూడా శామ్యూల్‌కు మహోన్నత స్థాయిలో గౌరవముండేది.

శామ్యూల్‌ను చదువు మాన్పించి, తనకు లాభసాటిగా వుండేట్టు ధన మార్జించేందుకు, కాఫీగింజల వ్యాపారం, వ్యవసాయం మొదలైన పనుల్లో చేర్పించాడు తండ్రి, కాని తనకు నచ్చని ఉద్యోగ, వ్యాపారాల్లో నుంచి పారిపోయి ఇంటికొచ్చి తండ్రికి జడిసి దాక్కుంటుండే వారు.

శామ్యూల్‌కు అభిరుచి లేని పనుల్లో ప్రవేశ పెట్టొద్దని తండ్రికి నచ్చచెప్పింది తల్లి

తండ్రి కొన్ని సమస్యలు ఇచ్చి తనను గదిలో బంధించి పనికి పోతుండేవాడు. వాటిని పూరించడానికి ఆలోచన చేసే విధానంతో తనకు పరిశోధనా పరిజ్ఞానం పెంపొందిందని చెప్పుకుంటుండేవారు శామ్యూల్ హానిమన్.

చదువుకోవాలని, శామ్యూల్‌కుండే ఆసక్తి ఉపాధ్యాయులకు జాలి కలిగించింది. దాంతో వారు జీతము లేకుండానే శామ్యూల్ హానిమన్ చదువులకు సహకరించేవారు.

బహు కుటుంబీకుడైన తండ్రి ఆర్థిక పరిస్థితి శామూల్ ఉన్నత విద్యకు అనుమతించినది కాదు. చేత డబ్బు లేక పోయినా స్వయం కృషితో చదువుకునేందుకు 1775వ సంవత్సరంలో లెప్సిక్ వైద్య విశ్వవిద్యాలయానికెళ్లారు. తను చదువు

కుంటూ శ్రీమంతులైన గ్రీక్ యువకులకు జర్మనీ, ఫ్రెంచ్ భాషలు బోధిస్తున్నా ఆంగ్ల భాషనుంచి "తర్జుమా"లు చేస్తూ వచ్చే ప్రతిఫలంతో జీవిస్తూ రెండేళ్లు గడిపారు.

మహోన్నతమైన వైద్య విద్యకోసం వియన్నా వెళ్లి అక్కడ రాజవైద్యుడైన డాక్టర్ క్వారిన్‌ను ఆశ్రయించి, స్వభావసిద్ధమైన తన అసాధారణ సౌజన్యంతో ఆయన హృదయాన్ని ఆకర్షించి ప్రధాన శిష్యుడుగా వుండి, హెర్మన్‌స్టెడ్ వెళ్లారు. అక్కడ హాఫ్రాత్ స్టేబర్గ్ పండితుడు, వారికి కావలసినంత వృక్షశాస్త్ర జ్ఞానం ప్రసాదించారు. అప్పటికి శామ్యూల్ హానిమన్, ఆంగ్లము, జర్మన్, గ్రీక్, ఇటాలియన్, లాటిన్, హిబ్రూ, స్పానిష్ మొదలైన భాషల్లో అఖండ పాండిత్యం గడించారు.

1779వ సంవత్సరం ఆగస్టు 10వ తేదీన యం. డి. పట్టా స్వీకరించారు.

1781వ సంవత్సరములో ఆరోగ్య శాఖాధికారిగా నియమితులైనారు. 1782న సంవత్సరం, నవంబర్ 17న 19 ఏళ్ల పడతి, జోనా లిపోల్డిన్ హెన్రిట్ కుచ్‌లెరిన్‌తో వివాహం చేసుకున్నారు.

వ్యాధి పీడిత ప్రజాసేవే ప్రధానాశయంగా, నిర్విరామంగా వైద్యం చేస్తూ;

నివారణ చేయబడి విడుదల చేయబడ్డ రోగులే తిరిగి అవే వ్యాధులతో తన దగ్గరికి వస్తూవుండడంతో రోగము నివారణ కాక తాత్కాలికంగా మాత్రమే అణిగి వుంటున్నదనే హేతుజన్యమైన ఆలోచన డాక్టర్ హానిమన్‌కు గలిగింది. తాత్కాలికంగా తగ్గించబడ్డ, లేక అణచివుంచిన పరిణామ వశంగా, ఆ వ్యాధి శరీరంలోనే మరొక రూపంలో అసాధ్య నివారణ వ్యాధిగా బయట పడుతూండటం గూడా ప్రామాణికంగా గుర్తించారు.

రోగ శాశ్వత నివారణకు మరొక మార్గముండి ఉండొచ్చునని ఆలోచించసాగి, అట్టి మార్గాన్నన్వేషించడానికి అప్పటి తమ వృత్తిని మానివేసి నూతన పరిశోధనా ప్రపంచంలో అడుగుపెట్టారు. ఆ సమయంలో డా. శామ్యూల్ హానిమన్ వెలిబుచ్చిన అభిప్రాయం ఇలా ఉన్నది.

"ఈ మందుల విచిత్ర గుణాలు, సంపూర్ణంగా తెలుసుకోబడియుండకపోవటం వల్ల వాటిని ప్రయోగించినప్పుడు మానవ శరీర తత్వంలో క్రొత్త లక్షణాలనుత్పత్తి చేయడమే కాక, దీర్ఘవ్యాధికి దింపి మృత్యువుకు కూడా దారి తీయగలవు. గాబట్టి ఈ విధమైన చికిత్సవల్ల అమాయక ప్రజలను చిత్రవధ చేస్తున్నాను కావచ్చుననే భయాందోళనవల్ల, నా సోదర ప్రజలకు ఏ రకమైన హాని జరగనీయకుండటానికి ఈ వైద్యాన్ని వదిలి వేశాను."

(సశేషం)

# Philosophy, Medicine and Hahnemann

*By* Dr. A. Ranga Rao

'Philosophy is a great old term. It connotes a vastness of thought. The origin of the earth, this cosmos, the relation between man and nature, the nature of this nature, all these are thought over discussed and debated by humanbeings from times immemorial. Different orders of diverse thought viewpoints divergent opinions were arrived at by men at various times and places. All this is called by the term Philosophy

India is a country having one of the oldest civilisations and cultures. Thought and philosophy prospered here from thousands of years. Like-wise moderen men in various countries of the west, mainly Germany, took to Philosophy and found newer theories and propounded many orders of thought basing themselves on modern scientific discoveries.

Medicine is a vast field and an old thought. It is as vast a field and as old a system as of mankind itself. From the man of primitive times men tried to control nature and utilise it to their advantage, to be able to be healthy and happy and conquer the diseases that confront them from time to time.

India is one of the countries where from the remotest olden days medicinal systems flourished and great men, sages and rishis dedicated themselves to the art of healing. They invented theories, experimented with thousands and thousands of materials to be useful in medicine and discovered many ways of curing diseases.

In modern times, countries in the west did a great amount of thinking on medicine and found many theories and drugs.

But what relation is there in all this between philosophy and medicine? It seems to many that there is no connection between these two. Many claim that it is apparent that these two are far away from each other and that there is no necessity of relating these two to one another.

It is here at this juncture of history, that Hahnemann the greatest of physicians, great ph losopher and sage, entered the world scene.

In Hahnemann's time, Germany was the centre of world philosophical thinking, great currants of thought arose which can be broadly represented in two terms one idealism and the other materialisim

Hahnemann gave his thought to the subject and came to his own conclusions which are akin neither to idealism nor to mater al sm.

Hahnemann was a doctor of medicine having the highest of reputation and regard.

As he was also a philosopher with the bent of original thinking and research, he applied his critical Faculties and analytical mind to medicine and the art of dealing with diseases.

He made researches. he made experiments with his own self and came to some difinete conclusions which are philosophical in basis rational in out look and logically irrefutable in the light of scientific development.

Thus he was the first man to apply philosophy to medicine and vice versa bring medicine to the fold of rational philosophy.

His highest philosophical genius came out in the form of his thinking on "Vital force". His discernment regarding the vital force was a great achievement which solved many of our puzzles.

It is his philosophy that helped him to come to a conclusion that the centre of disease is mind and by his experiments he proved it convincingly and there upon found the law of drugs that cures the sick man.

To understand his theory of potentisation one hase to have something of the above-materilist, higher philosophical knowledge. A sage, a philosopher as Hahnemann alone could venture to think and propose this theory of potencies.

As a philosopher in medicine and a medical man in philosophy he brought up medicine to the highest plane which the plane to which no other thought of medicine could climb to, as yet.

(Regd.)

# ZOYKHO Advertisers.

H O: 12-451 PAPAIAHPET, P. B. No. 47 WARANGAL-2. (A. P.)

B O: 1-1-261/10, CHIKKADAPALLY, HYDERABAD-20.


B O: Near VENKAT LAXMI TALKIES, KHAMMAM. (A. P.)

B O: MAIN ROAD, NIZAMABAD. (A. P.)

—Contact for Advertisements:—

INDIAN RAILWAYS, ALL INDIA RADIO.
A. P. S. R. T. C. BUSES, HOARDINGS, NEON SIGNS,
PLASTIC SIGNS, PRESS PUBLICITY, LITHO WORK,
ELECTRIC & TELEPHONE SUPPORTING POLES.
CINEMA SLIDES MAKING, DESIGNING,
SILK SCREEN PRINTING, CINEMA SLIDE EXHIBITION
& PAINTING.

*Please Visit!*



* For upto date Model in Radios & Transistors.
* For All type of Radio Spares and Electrical Goods.
* For Prompt & Quick Service.

## *M/s. Sreenivasa Radio House,*

Dealers in Telecraft, Telefunken, Alka, Economy
Radios & Transistors

Jaya Prakash Narayan Road, WARANGAL.

VIJETHA

# హోమియోపతి వైద్యము చేయుటము ఎలా?

డా॥ S. P. కొప్పికర్. B. H. M. S., మదరాసు

నేను కలకత్తా నగరమున నాల్గు సంవత్సరములు చదివినాను. మా కళాశాల చాల చిన్నది మరియు బోధన మాకు సంతృప్తి కరంగా యుండెడిదికాదు. మాకు ఎన్నో సమస్యలుండెడివి. ఒక రోజు మేము విద్యార్థులమందరము ప్రిన్సిపాల్‌గారి వద్దకు వెళ్ళి, మాకు "శరీర రచనా మరియు క్రియా విజ్ఞానము" విషయము తగినంతగా బోధించలేదని అరిచినాము. అందులకు వారు ఈ విధంగా సమాధానమిచ్చారు. "దయచేసి నా మాటలు వినండి. నా వెంట నల్గురు ఇతర వైద్యులు కూడా U. S. Aకు వచ్చినారు. ఆ ముగ్గురిలో ఇరువురు శస్త్ర చికిత్సయందు ప్రావీణ్యతను, మరి మిగిలిన ఒక వైద్యుడు ప్రసూతి శాస్త్రము (మిడ్ వయిఫరి) ప్రావీణ్యతను పొందినారు. ఇక నేను హోమియోపతియందు ప్రావీణ్యము గడించినాను. ఇప్పుడు నేను ప్రతి రోగి నుండి రూ 32/- నా యొక్క (Consultation) ఫీజుగా పొందుతున్నాను. దినమునకు కనీసము ముప్పది మంది వ్యాధిగ్రస్తులు నా వద్దకు చికిత్స కొరకు వచ్చుచున్నారు. నా తోడుగా విదేశమునకు వచ్చిన ముగ్గురు శస్త్ర చికిత్సకులు మూడు మాసములలో గడించనంతగా నేను మూడు దినములలో సంపాదించుచున్నానంటే, నేను ఫారీన్ రిటర్న్డ్ అనా? కాదు. ఇందుకు కారణము, నాకు నా ఔషదములపై గల అచంచలవిశ్వాసము మరియు నాకు ఔషద విజ్ఞానమున (Materia Medica) గల పరిజ్ఞానము; ఔషదముల యొక్క సాఫల్య క్రియ మాత్రమే. అందుచేతనే నేను ఈ విధంగా ప్రాక్టీస్‌ను కల్గివుంటున్నాను. మీరు వ్యాధి విజ్ఞానము (Pathology) శరీర విజ్ఞానమును అభ్యసించడములోనే చాల కాలమును వృదాగా గడుపుచున్నారు: కాని అవి కావు వ్యాధి నిర్మూలకములు. అది ఔషద విజ్ఞానశాస్త్రము (Materia Medica) వలన సాధ్యమవుతుంది."

నేను కలకత్తా నగరమునకు సారూప్య చికిత్సను గురించి అభ్యసించుటకేగాని, శరీర రచన (Anatomy) వ్యాధి విజ్ఞానము (Pathology)మున్నగునవి అభ్యసించుటకు గాదు వెళ్ళినది. అయినప్పటికి పాథలోజీ కూడా చాల అభ్యసించినను నాకు అంత తక్కువగనే అవసరపడుచున్నది. అనుకొనకుండానె, ఆకస్మికముగనె నేను ఫారెస్ట్‌రెంజర్ అయినటువంటి మా మామగారివద్ద హోమియోపతి నేర్చుకొనుట జరిగింది. వారు. తన జీవితమంతా అడవిలోనే గడిపేవారు. వారు ఎందుకు

హోమియోపతి అభ్యసించారు ? అని సందేహము కలుగవచ్చు కారణమేమంటే ఒక మారు వారికి ప్లీహము (Splean) కాలేయము (Liver)ల యందు వికృత తత్వము గల్గి మలేరియా జ్వరము సంభవించి మరణశయ్యపైనుండజేసెను. క్వైనైను మోతాదు ఎంత కొద్ది మాత్రము యిచ్చినను మరణము తథ్యమని వైద్యులు చెప్పి యుండిరి (ఇదే విధముగా నా బావమరిది ఒకరు మరణించియుండెను. ఆ సమయములో బొంబాయి నగరమందు మలేరియా ఉధృతముగా నుండెను). నేను "హనోవర్" నందు నివసించుచుంటిని. అది బొంబాయి, మదరాసు బార్డరునందున్న పట్టణము. నేను మామాగారిని బక్క చిక్కి, కన్నులు లోతుసకిపోయి, ప్రేతకళ వుట్టి పడుతుండగ చూడవలసి వచ్చినది అప్పుడు వారు మెంగుళూరు పోవుచుండెను. కాని మూడు మాసముల అనంతరమువారి తిర్గు ప్రయాణమున నేను వారి గుర్తుపట్టనే లేక పోయినాను. వారు సంపూర్ణ ఆరోగ్యవంతుడుగను, హుషారుగనుయున్నారు. వారు "నన్ను ఒక లవణము (Salt) సంపూర్ణ ఆరోగ్యవంతుని చేసినది" అని నుడివిరి. అప్పటి వరకు నాకు హోమియోపతిపై దృష్టియేలేకుండెను కావున వారు ఏమన్నది నాకు అర్ధమే కాకుండెను. వారు "కంకనాడి" వెళ్ళియుండిరట. అచ్చట "నేట్రిం మూర్" వారికి ఇవ్వబడినదట ఆ లవణమే వారి ప్లీహము, కాలేయము, మలేరియా వ్యాధిని తొలగించి ఒక నూతన మానవుని చేసినదట. ఆ నూతన మానవుడు అన్యమానవ కళ్యాణార్థము ఆ బాటనే తొక్కదల్చినాడు. ఈ విధముగా వారు హోమియోపతి యందు ఉత్సాహిత కల్గి, అభ్యసించి పేరుగన్న హోమియోపత్ అయినారు. అదృష్టము కొలదివారి మొదట సిఫారస్ చేయబడిన పుస్తకము గర్వింపదగిన "Leaders in Therapeutics" by Nash. అందు కావలిసినంత ఉత్సాహము, ప్రోత్సాహమును లభింపగలదు

ఈ. మా. మామగారు వందల కొలది వ్యాధి గ్రస్తులను బాధావిముక్తులచేసిరి. వారు ఒక హోమియో వ్యాప్తి అభిలాషి. వారు నాకు హోమియోపతిలో ప్రవేశము కల్పించి ఇట్లు చెప్పిరి. "శంకర్ ఇతర అలోపతి వైద్యులకు నా మాటలయొక్క ప్రయోజనము లేదు. కారణము వారు "నీకు తెలిసినదేమి? నీవు వైద్యుడవుకావు. నీవు పట్టభద్రుడవు కావు. మరి నీవెట్లు మాకు హోమియోపతిని బోధించెదవు? వైద్య శాస్త్రము గురించి నీవేమెరుగుదువు?" అందురు. ఇవి అన్నియు అప్రయోజనములు, అప్రస్తుతములు. అందుచే నీవు ఒక హోమియోపత్ వికమ్ము" ఇది వారి యొక్క సలహా అందుకు నేను ఒక M. B. B. S. ను అయి దానికన్న ఇది మెరుగని చెపుతాను అని నుడివితిని. అందులకు వారు ఈ విధముగా "లేదు! లేదు! M. B. B. S. వి

13వ పేజిలో

వైద్య విజ్ఞానంతో విజయవంతంగా విలసిల్లే "హోమియో జ్యోతి"కి మా సుస్వాగతము;

దేశమంతా శరవేగప్రగతిన ఘనకీర్తి నందుటకు "హోమియో జ్యోతి"కి మా శుభాశీస్సులు:

ఈ సందర్భంలోనే:

"శ్రీ దత్తాత్రేయ హోమియో సర్విసెస్" అనే మా శాఖ కొత్తగూడెంలో సేవ చేస్తున్నట్టు తెలపడానికి సంతోషిస్తున్నాము.

ఇదే సమయంలో:

గృహవైద్యదిలా ఉపయోగపడే మా "ఆరోగ్య జ్యోతి" వైద్యచక్రం (Disk) త్వరలోనే మీ సేవలోకి రాగలదని ప్రకటించటానికి ఆనందిస్తున్నాము.

—సవోదయ హోమియో సర్విసెస్

ఖమ్మం

కాబోదు. వారు నిన్ను పూర్తిగా మార్చి వేయగలరు మరియు నీవు హోమియోపతి విషయముననే ప్రయత్నించవు: కారణము ఒక అల్లోపతి వైద్యుడగుట సులభము. ఒక మిక్చర్‌ని ఎవరైనా ఇవ్వవచ్చును ఇంతెందుకు ఒక కంపౌండరు సయితము ఇవ్వగలడు కాని సూత్రప్రాప్తియమైన, క్రమానుసారముగా హోమియో చికిత్సచేయుట ఒక సంపూర్ణ (అశేష) సమయవృత్తి" అని జవాబు పలికిరి

ఎట్లయిననేమి, నేను కలకత్తాకు వెళ్లాను మరియు హోమియోపత్‌నయ్యాను. మీరెరుగుదురు స్వచ్ఛంద హోమియో వైద్యుడగుటకు చక్కని మార్గదర్శి మరియు మంచి పుస్తకములు కావలెను. అదృష్టవశమున నా మామగారు ఎల్లప్పుడు ఎలెన్స్ "Keynotes" పుస్తకమును వెంటనుంచుకొనేడివారు వారు నాకు ఆ పుస్తకమును బోధించేడివారు. అది ఒక బంగారుఘని దానిలో నీవు ఏ, ఏ క్రియాకర విషయముల, ఆసక్తికర విషయముల నెరుగగోరెదవో అవి అన్నియు లభ్యమగును. వారికి దానియందు అత్యంత విశ్వాసము కలిగించ. వారు ఆ పుస్తక సహాయముతో సాధించిన విజయవంతమైన కేసును వివరిస్తాను

నేను ఒక మారు వారి యింట్లో వుండుటకు వెళ్లితిని అది "కిర్ వర్" పట్టణమునకు వెళ్ళే రోడ్డుపై 30 మైళ్ళ దూరమునయున్న గ్రామము. మాకు ఆరు ఫర్లాంగుల దూరమున పొలములున్నవి ఒక వుదయమున ఒక కారు పట్టణమునకు పోవుచుండగా మేము చూచితిమి. ఇంతలో ఒక గ్రామస్తుడు త్వర త్వరగా నడచి మా వద్దకు వచ్చి యిట్లనెను "నేనేమి చేయుదు! ఆ డాక్టర్ మమ్ము ముంచాడు." అసలు సంగతేమి అని మేము అడిగితిమి. కాన్పు చేయుటకు వారు కాన్పూర్ నుండి ఒక వైద్యుని పిలిపించారు గంటకు, రెండు గంటలకు ఒక తడువ నొప్పులు వచ్చుచుండుటచేత, ఏవో కొన్ని పరికరములు తీసుకునివచ్చెదనని ఆవైద్యుడు వున్న సామాగ్రిని సైతం తీసుకుని పోయినాడు. కావున తిరిగిరాడేమో ఇప్పుడు ఏమి చేయుదము అని ఆ గ్రామస్తుడు అనెను ఇప్పుడు ఆ ఆడబిడ్డ యొక్క బాధ ఏమిటి అని మామాగారు అడిగిరి అందుకు గ్రామస్థుడిట్లు చెప్పెను "ఆమెకు మూడు, నాలుగు గంటలుగా నొప్పులు లేవు ఆమె మగతగా (Drowsy), గాఢ నిద్రాయుత (Comalose)మై యున్నది". వెంటనే మామాగారు ఆమె కొరకు జెల్సిమియం 200 ఒక మోతాదు (Dose) తెచ్చియిమ్మని చెప్పిరి నేను ఆ వ్యక్తికి ఆ మోతాదునిచ్చితిని అతడు అక్కడి నుండి వెళ్ళిపోయెను, కొద్ది సమయమునకే ఒక పిల్లవాడు పరుగెత్తుతువచ్చి, మోతాదునిచ్చిన అయిదు నిముషములలోనే ఒకటి రెండు చక్కని నొప్పులు వచ్చి ప్రసూతి చెందినది కాని ఆమెకు మూర్ఛ, ప్రసూతి అయిన క్షణమునుండె ఆరంభమయినదని చెప్పెను మా మామగారు అసలె జెల్సిమియం పేషంటు ఈ మాట వింటూనే బాత్‌రూంకివెళ్తూ "ఎమిల్ నైట్రైట్ IM" ఒక మోతాదు పంపించుమని చెప్పెను. అది పేషంటు యొక్క నాలుకపై రుద్దవలెనని చెప్పెను ఆ మోతాదు తీసుకుని, ఆ పిల్లవాడు యింటికి పరుగెత్తెను తిరిగి పది నిముషములకు వచ్చి మీరు యిచ్చిన మోతాదు వేసిన ఒక్క నిముషమునకే

ఆమె కన్నులు విప్పి, తనకేమైనదని, తల్లి ఎందుకు ఏడ్చుచున్నదని, అందరు ఎందుకు గుమిగూడినారని, ఆశ్చర్యముగా అడిగినదని చెప్పెను ఇంతలో లోపల నుండి మామగారు కూడా వచ్చిరి. నేను వారిని "మీరు ఈ మందు (Amly. nitrate) ఎట్లు ఎన్నుకున్నారు" అని అడిగితిని వారు ఎల్లెన్స్‌కీ నోట్స్ చూడమని జవాబు చెప్పిరి. నేను అల్లే ఎమిల్ నైట్రైట్ చివరగానున్న వాక్యమును కనుగొంటిని.

"Puerperal Convulsions immediately after delivery" అనగా ప్రసూతి తక్షణమే మూర్ఛలు కల్గుటయని అర్థము. అట్లే మూర్ఛలు ప్రసూతి ముందు, వెంట, వెనుక కూడా యున్న 'సిక్యూట. వి.' ప్రసూతిలో. అనంతరము యున్న 'హయోస్యామస్' పని చేయును. మీరు ఈ విధముగా మెటీరియా మెడికా అధ్యయనము చేసిన మీకు అపజయమన్నది కలలోగూడ కలుగదు.

కొన్ని సంవత్సరముల తరువాత, నేను ఒక పత్రికయందు ఒక వైద్యుని యొక్క అనుభవము చదువుచుంటిని అది వంధ్యత్వపు కేసు. ఆ స్త్రీ రోగి రెండు సంవత్సరముల కాలము ఎన్నియో ఔషధముల యత్నించి. గర్భమును ధరించుట యందు విఫలురాలయ్యెను. ఆమె ఒక రోజు డాక్టర్‌తో, విస్మయహ వాక్యములనిట్లు పలికెను "బహుశా నాకు గర్భమును దాల్చు యోగములేదేమో ప్రతి కలయిక నంతరము వీర్యము యోని మార్గము గుండా పోవునుగదా". ఈ వాక్యమును దృష్టి నుంచుకుని కృషి సల్పిన డాక్టర్‌గార్కి ఔషధ సాగరమున "నేట్రం కార్బ్" పై లక్షణములకు సరిపడునని మెటీరియా మెడికా యందు గోచరించెను వారు Nat. Carb IM ఆ స్త్రీకి యిచ్చిరి. వెను వెంట నెలకే ఆమె గర్భమును దాల్చెను.

ఇంతకి చెప్పవచ్చే దేమిటనగా, నాకున్న అలవాటు ప్రకారం, ఆ ఔషధము క్రింద, ఈ లక్షణమునుగూడ నా ఎల్లెన్స్ కీనోటుసులో గుర్తు చేసుకుందామని తెరిచె అప్పటికి అందులో అది ముద్రితమైయున్నది. అందులకే ముందర చెప్పినట్లుగా ఈ పుస్తకము ఒక ఆసక్తి మరియు శ్రద్ధాజనకమైనది ఇది బంగారుపని యనుటలో యించుకయు సందేహము లేదు కాని చాల కష్టసాధ్యమైన బంగారుపని, త్రవ్వక మునకు సులభము కానిది మీ వెంట హచిన్‌సన్స్ "క్లినికల్ మెథడ్స్" మరియు ఎల్లెన్స్ "కీనోటుస్" యుండుట చాల అవసరము.

(సశేషము)

స్వేచ్ఛానువాదము:- **డా॥ కే. ఎం. భూమా,**

**H. M. B. S,**

(ఇండియన్ జర్నల్ ఆఫ్ హోమియోపతిక్ మెడిసన్ సౌజన్యముతో)-

---

బొంబాయి హోమియోపతిక్ కళాశాలలో డా॥ కొప్పికర్

(మెంబర్. రిసర్చ్ అడ్వయిజరి బోర్డ్ అఫ్ ది సెంట్రల్ హోమియోపతిక్

కౌన్సిల్. డెల్హి.) యిచ్చిన ఉపన్యాసము.

# సైకోటిక్ కో (*Sycotic Co*)

డా. యం. వి. సాగర్

1. చిరాకు, సిగ్గు, కుక్కవంటి సాదుజంతువులనినను భయము–
2. ఒంటరిగా నుండుటకు భయము. రాత్రిలందు చనిపోయిన వారిగూర్చి కలలు – విద్రలే.
3. రాత్రియందు బాధలధికము – ఉద్రిక్తమువలన బాధలు హెచ్చును. కదలికవలన, వెచ్చదనముచే ఉపశమనము.
4. కోడిగుడ్లు అనిన ఓకరింపు – వాసనకూడ పడదు. క్రొవ్వు మరియు తీపి పదార్థములయందు కోర్కె.
5. తరుణ లేక కాలిక బ్రోంకైటిస్. ముక్కు, గొంతులనుండి శ్లేష్మము వెడలుచుండుట.

ఈ రోగి అనారోగ్యముగా, పాలిపోయినటుల, రక్తహీనముగా, లావుగా యుండును. చర్మము జిడ్డుగా యుండును వెంట్రుకలు నల్లగా, చాలా అందముగా యుండును సకాలమునకు ముందే వెంట్రుకలు నరియుట ప్రారంభించును. వెంట్రుకలు ముఖముపై యుండును

మనస్సు:– చిరాకు, దుఃఖపూరితము. మందగింపు, సిగ్గు, సునిశితము. ఒంటరిగా నుండుటకు భయము, జంతువులనినను, కుక్కలనినను భయము, గోళ్ల కొరుకుచుండును.

తల:– వారమునకు ఒకసారి తలనొప్పి. ఎడమవైపు అధికము, వేడి మరియు విశ్రాంతి వలన ధనారింపు ఉపశమనము, ధ్వని, వలన ఉద్రేకము. నుదిటియందు రక్తప్రసరణాధిక్యతతో కలుగు తలనొప్పి, కొలది దినములవరకు యుండి ఉపశమించును. ఋతుకాలమున పొర్లు, పొర్లు,గాకల్గు తలనొప్పి (ఋతు సమయమునకు ముందుగాని, తర్వాతగాని) ట్యూబర్కులస్ మెనెంజైటీస్ యందువలె క్రమక్రమముగా పిల్లలలో కల్గు తలనొప్పి (Helliborus) తలపై వెండ్రుకలు ఊడుచుండును, చుండ్రు పేలు కొరుకుట.

ముఖము:– ఉదయమున ముఖము పొంగరించి యుండుట, ప్రత్యేకముగా కమల క్రింది భాగము (కను బొట్టలు). ముఖముపై మొటిమలవంటి ఎర్రటి పొక్కులు లేచును. లేక చర్మము పైపైన ఎర్రబడుట యుండును, ముఖమునందలి నరములకు కల్గెడు బలహీనత. కుడిదుగ్గ అపాయకరముగా ఉబ్బుట (ఇది నివారణ అసాధ్యము).

కన్నులు:– కన్నులు ఎరుపు, కనురెప్పలయందు కంతులు. వెలుగు చూడ లేమి. వస్తువు సగము మాత్రమే కనబడుట (Aur. Met,") కనుగుడ్లయందు నొప్పి, అస్వచ్ఛమైన పారదర్శకత్వము.

చెవులు:– చెముడు, చీము, గులిబి ఎక్కువగా తయారగును. చెవుల క్రిందిభాగము పగిలినట్లు యుండును. చెవిలో దురద.

ముక్కు:– ముక్కుకారుట. ఇది 50% రోగులలో కనిపించును శ్వాస యందు కష్టము, ఎండిపోయినట్లు (పిండుచున్నట్లు). బిగపట్టినట్లు మంటతో కూడిన (ఆమత్వక్కు) కాయలు (Polips) ముక్కుయొక్క చివరలు పగిలినట్లు యుండుట యుండును. ముక్కునుండి రక్తము కారుట, వాసన తెలియకుండుట, తుమ్ములు, కన్నీరు. ముక్కునుండి రక్తముతో కూడిన చీమిడి కారుట.

నోరు:– పెదిమలు ఆర్చుకొనిపోవుట, పగులుట, నోటి చివరలు పగులుట నోటిలో దద్దుపొక్కులు. నాలిక పుంటుపలె మంట, చెక్కులు, చెక్కులుగా పగిలినటుల యుండుట. నాలికపై దీర్ఘమైన పుండ్లు. నాలిక అరిపోయి యుండుట. నాలికపై నోటి అమత్వచ్చు అంటుకొనిపోవుట నాలుకపై పులిపిరి. నోటి దుర్వాసన, అరుచి, నోటియందు లాలాజలము అధికముగా స్రవించుట

గొంతుక:– థైరాడ్‌గ్రంధి పెద్దదగుట. మెడయందు గొంతుయందు కంతులు బయలుదేరుట. గవదబిళ్ళల వాపు జున్నువంటి పదార్థము గవద బిళ్లలనుండి వెడలుట. గవద బిల్లలు, గ్రంథులు పెద్దవగును. దీనివలన తీవ్రమైన నొప్పి. గుటకవేయుట కష్టము. గొంతు అరిపోయినటుల (గరుకుగా) యుండును ఉదయమున గొంతునుండి బాగా తెమడ వెడలుట; గొంతువాపు.

ఆకలి:– ఆహారముయందు తృప్తి లేకుండుట. కోపిగ్రుష్టియందు అనహ్యత. ఇది అత్యధికమైన కేసులలో కనిపించును. గుడ్డుపేరు వినగనే ఓకరింపు కలుగును. కొవ్వు, ఉల్లిగడ్డ, ఆరెంజ్, పాలు, పాలతోకూడిన వంటకములు, ఉప్పు, పంచదార, టీ, వినీగర్, మాంసములు ఇష్టములేకపోవుట, కొందరిలో వెన్న, కొవ్వు, తీపి పదార్థములయందు అధికమైన కోర్కె వంట వాసనచే ఓకరింపు (Colchicum).

ఆమాషయము:– ఓకరింపు, ఆహారహితవు లేకుండుట, మంటతోకూడిన నొప్పి, పుల్లనితేన్పులు, ఆమాశయ పైభాగమున (Epigastrin) నొప్పి, వాయుపూరితమై యుండును. కడుపు ఉబ్బరించుట, రాత్రియందు వాంతియగును కావున కడుపు ఖాళీగా ఉంచుకొనగోరును.

పొత్తికడుపు:– పొత్తికడుపు ఉబ్బియుండును. పొత్తికడుపునకు ఇరుపైపు గజ్జలయందు నొప్పి, గుదమునందు ఖాళీ (ఉబ్బిన) యున్నట్లు భావన సన్నని పొడుగుపాటి ముక్కలు గుచ్చుకొనుచున్నట్లు పురీషమునందు నొప్పి. అమాషయము దిగజారుట. పురీషయము పైభాగమున పులిపిరికాయలు.

మలము:– అసమానమైన మలబద్ధము, లేక నీటి విరేచనములు (ఉదయమునగాని, ఉద్రేకమువలన గాని), భుజించినవెంటనే పలుచని విరేచనములు

నురుగుతోగూడిన విరోచనములు, మలమునకు ముందుగాని, మలముతోగాని జిగుట పడును విరేచనము పేలిపోయి, గుటిపలుగా, దుర్వాసనతో యుండును.

మూత్రము:– శ్వేతధాతుపోవుట అధికమైన వాసన. మూత్రపిండముల వాపు దానివలన మూత్రములో చీము. మూత్రపిండములు శిథిలమగును. మూత్ర కోషములో తీవ్రమైన బాధయుండును. తరచుగా బాధతోకూడిన మూత్రవిసర్జన. వీటివలన శరీరము క్షీణించుచుండును

మూత్రావయవములు:– ఈ ఔషధమునకు మర్మావయవముపై బాగుగా పనిచేయు శక్తి గలదు మూత్రపిండములనుండి మూత్రద్వారము చివరవరకు మంట, చురుకు, పోట్లు యుండును. మూత్రకోశవు వాపును, స్త్రీ. పురుష మూత్రద్వారపు వాపు. లింగకాయవాపును తగ్గించును

స్త్రీ అవయవములు:– ఋతుసమయమున అధిక రక్తస్రావము. బహిష్టకు, బహిష్టకు, మధ్యన రక్తస్రావము. గర్భాశయమున మెత్తని కంతులు (Polyps) బయలుదేరును. ఆరుమాసములవరకు బహిష్టు అణగారుట ఋతుస్రావం. కుసుమ తెలుపు పసుపు వర్ణముతోను లేక గోదుమవర్ణములోగాని యుండును. కుసుమ ఒరుపును కల్గించునదియు, శరీరమును కృశింప చేయునదై యుండును. యోనియందు వాపు అండాశయము యందు ద్రవపుకంతి. క్షయ సంబంధమైన గ్రంథి మరియు అండాశయవాపు సంభోగమునందయిష్టత.

ఛాతి (చెస్ట్):– ప్రక్కటెముకల కండరములయందు నొప్పి. కుడిఊపిరి తిత్తి క్రింది భాగమున ఆకస్మికముగా కల్గు నొప్పి. ఎడమ భుజమునందు నొప్పి. ఊపిరితిత్తి పైభాగము స్టెతెస్కోపుతో పరీక్షించిన బురగుల (అసాధరణ) శబ్దము వినిపించును. X–Rayలో ఏమియు కనిపించదు.

శ్వాసావయవములు:– దమ్ము. ఊపిరితిత్తుల వాపు, చల్లని తేమ వలన ఉద్రేకము, సముద్రపుఒడ్డున ఉపశమనము., దగ్గు, పిల్లనగ్రోవి శబ్దములు వినిపించును (2–3 A.M.) నడుటచే దగ్గు శ్వాస అడకపోవుట, ఎగపోయుట. శ్వాస కోసములయందు చలికాలమున వాపు, తీవ్రమైన కుదుపులు గల్గిన దగ్గు 2 A.M. నుండి 6 A.M. (రాత్రులయందు) ఉద్రేకము. ఉదయము తేలికైన ఉమ్మితో గూడిన దగ్గు – తల, ఛాతి చల్లగానుండును, వాసనతోగూడిన కఠినమైన శ్లేష్మముతో గల దగ్గు. ఇది క్షయస్థితి మారకుండా చేయగలదు

మెడ – వీపు భుజములు:– మెడ నరములకు సంబంధించిన కీళ్లవాతము, అత్యధికమైన నడుము నొప్పి. వెన్నెముక కండరముల వాతము, వాపు బిగిసినట్లు

యుండుట తల. పెడసరము వాపు. నడుము త్రికాస్థి ( Sacram )కి సంబంధించిన నొప్పి. తుంటియందు నొప్పి బిగపట్టినట్లుగా యుండును. కూర్చున్న తర్వాతను. రాత్రి బాధలు అధికమగును కదలికవలన వేడివలన ఉపశమనము. భుజము నరములకు సంబంధించిన వాతము

కాళ్ళు – చేతులు:– చేతివ్రేళ్ళు. కీళ్లయందు వాపు నొప్పి. వేడి నీటి వలన ఉపశమనము. వ్రేళ్ళపై చిన్నచిన్న ముడుతలవలె కంతులు లేచును. అరచేతి వ్రేళ్లయందు కణుపుల సందులయందు వాపు వ్రేళ్ల పైకి వ్యాప్తి చెందును. అర చేతియందు తిమ్మిరి. వ్రేళ్లయందు ఈదుపులు. చేతియందు గుచ్చుచున్నటుల బాధ. గోళ్లు పెలుసుగా, తేలికగా పగులును.

ఆమవాతము, మోకాలిపై, చీలమండపై వాపు మరియు నొప్పిగా యుండును అరికాలు బాధ. రాత్రి పాదములయందు వాపు. పాదమునందు అస్థిమితము. పెద్దవేలునుండి బాధగా యుండును.

చర్మము:– వ్రేళ్ల చివరలు పగిలియుండును. మడిమపై పగుళ్లు. చేతులపై, పాదములపై, శరీరముపై పులిపిరికాయలు. అరచేతియందు పగుళ్లు, దురద రాత్రి అధికము. మొఖముపై నోటి భాగముపై మచ్చలపై, మోకాలుపై, ద్రవపు పొక్కులు (Herps) ఛాతీ, మెడ, మొఖముపై ఎగ్జిమా. నాల్గు మాసములనుండి రెండు సంవత్సరములు పిల్లలో అగుపించును

నిద్ర:– విశ్రాంతి లేమి. ఒంటరిగా పడుకొనుటకు భయము. నిద్రయందు ఛాతి భారమై ఊపిరి ఆడకుండుట. ఇది అమిత భయముతో కలుగవచ్చును. తలపై, శరీరముపై నిద్రలో చమటలు. చచ్చిన వారినిగురించి కలలు 2–3A.M నిద్రనుండి లేచి కూర్చొందును దగ్గు ఆయాసమువలన 3 గంటలవరకు నిద్ర లేమి.

పోల్చదగిన మందులు:– నైట్రిక్ ఆసిడ్, ఆంటింటార్ట. కాల్కమెటల్, ఫెర్రం సల్ఫ. రూస్‌టాక్స. తూజా. బాసిలినం.

## *Dysmenorrhoea - Causes - Cure.*

T. JOGINATHAM, B.Sc., B.Ed., A.M I.H.
KAZIPET.

Man and woman are created by God with equal responsibilities, but with different anotomical structures. Man and woman are equal in status, but are not identical- says Mahatma Gandhiji in his "Role of women in society". The woman is having complicated internal mechanism more than Man. For the male lives h s life on an even hormonal keet, female functions-physically and emotion-ally-in cyclic ups and downs correlated with menstruation and the regular ebb and flow of the sex hormones her body secretes.

Starting from the puberty age upto menopause a woman will be having sexual age. During this period woman may have different menstrual compliants: viz-

a) AMENORRHOEA:- Not menstruating first time in normal age, or stoppage of menstrual flow after being once established due to various reasons.

b) Suppression of mensus and scanty mensus - having very less menstrual flow and for a lesser time instead of 72 hours and in some cases having completely stopped.

c) IRREGULAR MENSTRUATION:- Instead of menstruation for every 28 or 30 days with a normal discharge of 12 ounces, having, either before time or lately,

d) VICARIOUS MENSTRUATION:- Instead of passing blood from her genitals as usual for every 28 days, passes blood from here nose, stomach, rectum or skin every 28th day, lasting for 4 days vicariously.

e) MENORRHAGIA:- Having menstruation in excess quantity during mensus and having menstruation for every 9 or 10 days. A woman thus has more than one menstruation in a month or a 7th or 8th day menstru-ation or bleed profusely during the usual limit of 4 days.

f) METRORRHAGIA:– A disorder where a woman will have bleeding independently of menstruat on.

g) DYSMENORRHOEA:– A worst possible disorder in some women will menstruate with very much difficulty, pain, colic, etc.

Out of all above disorders" DYSMENORRHOEA" is the worst possible complaint. As Dysmenorrhoea is a horrible complaint which will lead to sterility. It should be dealt carefully by a gynaecologist. Ordinarly healthy menstruation is attended with some amout of pain and discomfort. Cases where the pain is very severe, are called cases of Dysmenorrohoea. The pain is usually felt in the lower abdomen, back and sacrum.

WHAT IS MENSTUATION?

During menstrual flow, a woman's overies, which produce the two female hormones "OESTROGEN" and PROGESTERONE" are relatively quiescent. The secretion of oestrogen drops to its lowest pint and no progesterone at all is manufactured. Then, slowly, the ovaries produce oestrogen in increasing amounts, rising to a peak as an egg is released about 15 days before the next mensus. Following ovalution the ovaries also produce progesterone, which prepares the wall of uterus for the nesting of a fertilized egg. The progesterone secretion reaches a peak about a week before the mensus, then declines rapidly. Oestrogen production reaching a second peak, declines more slowly. Within this monthly pattern there are vide individual variations, both in the amount of hormones produced and in the repidity of their rise and fall–This is about menstruation.

SYMPTONS OF DYSMENORRHOEA: During mensus, there will be unbearable pain, agony. This pain will occur in the lower portion of abdomen and will extend upto thighs. The menstrual blood will be flowing with colic or pressive or stabling or shooting pains. Due to too much shooting and pressing pain, the woman will be folding her body on the floor and rool to sides. In some cases frequent urge to urinate will be there. Headache, Nausea, Vomitting, Anger are general symptoms. Generally

Dysmenorrhoea patients will be having less menstruation except in some rare cases.

REASONS FOR DYSMENORRHOEA:

1) It is usually due to recent or old-standing inflamma- tion or deformity or obstruction or displacement of uterus, ovaries or fallopian tubes.
2) It may be due to the anotomical disorders existing from birth.
3) It my be due to neuralgic complaints of uterus.
4) It may be due to sudden excitements of brain, excess labour, Anaemia and etc.
5) It may be due to some irregularities committed during first menses just like cold bath, irregular diet etc.,

COMPLAINTS IF NEGLECTED: If proper treatment is not given in early stages dysmenorrhoea patients are liable to be attacked with bronchial asthma, epilepsy, migraine like headaches, hives, backaches, constipation, diarrhoea dizziness and lip ulcers, sterility and etc.,

TYPES OF DYSMENORRHOEA: There are THREE important types of Dysnenorrhoea so commonly existing in majority of women -A- Neuralgic -B- Obstructive -C- Membranous dysmenorrhoeas.

A) NEURALGIC DYSMENORRHOEA:- This type of dysmenorrhoea will exist in women who are anaemic, weak and having neuralgic disorders. These women will be having aggravation with cold or damp atmos- phere, increased labour, and excess of food. They will have amelioration with hot applications in uterus, flowiug lately prolapsing of uterus and etc.

Those who are suffering from this type, if they eat less before menses, they will not get aggravation of pains.

Dr Ludlam says "A hearty meal at the begining of the period would increase the suffering in a ten-fold degree. Due to lack of affection and sexual happiness between husband and wife, forcible coition, excess coition stopping coition before the woman reaches climix point, also will lead to this type of dysmeno- rrhoea. Generally this type will come heriditarily. The pains may be in lower abdomen, ovaries or in all parts of the body with neuralgia. If the menstrual

blood flows normally, the pains will go away. Otherwise pains will aggravate in spasms.

B) OBSTRUCTIVE DYSMENORRHOEA: This will be cuased due to the obstruction caused by the menstrual blood clotted inside the uterus without flowing through cervix. The reason for this is cervix being closed or pratially closed or hardened. That menas an obstruction caused for the free passage of menstrual blood due to blood clotting in cervix and uterus or hardened cervix with reduced hole. Dysmenorrhoea caused due to this obstruction is called 'Obstructive Dysmenorrhoea'. If not this dysmenorrhoea will be caused due to accumulation of foreign bodies in uterus and cervix or due to polypi, tumors, cancer etc., causing obstructing for free flow of menstrual blood. Due to this obstruction caused, the uterus or cervix will be swollen causing severe pain in lower abdomen. In addition to the above reasons, this may be caused injurious to the uterus, deliveries, had habits the lining of the canal of uterus getting damaged and causing adhesions forming atresia to the menstrual flow.

Generally this type of Dysmenorrhoea will be more in those who have not produced children than those who had children. Why it is so because the woman who had children will be having developed uterus and cervix. Their muscles are habituated for expansion (as in pregnancy). So the pain will be less in those who had children.

In this type of Dysmenorrhoea, eventhough the woman struggles hadly, menstrual blood does not flow freely. It flows intermitantly with small amount. The menstruation will be generally delayed This type will lead to sterility. If this type is standing for a longer time, it is better to give surgical treatment instead of giving internal medicines, if it is known clearly some obstruction is inside the uterus.

C) MEMBRANOUS DYSMENORRHOEA : Some women who are stout and indulged in over eating, will menstruate with a matter known as FIBRIN. Their menstrual blood will be mixed with the pieces

of fibrin. This fibrin will generally go through the menstrual blood in women of rheumatic diathesis and in women who have had children. There are controverses in views regarding this type of dysmen-orrhoea. Dr. Dewey and Dr. Vircho etc. have expressed different views.

Those ladies who are suffering from membranous dysmenorrhoea, during menstruation ovaries will be swollen. causing pain and uneasiness. Generally left side ovary will pain badly and give amelioration no sooner fibrin membranous shreds will go through menstrual blood.

Dr. Ludlam says "When the period sets In, the ovaries are often found to be swlloen and tender, and the seat of discomfort. In a majority of cases there is considerable pain in the ovarian region (usually the left) which persists until after the escape of the flow and of the shreds also. Sterility is an inevitable, but not always incurable consequences of the membrabous dysmenorrhoea". (To be contd.)




***Once only***

The Bottle Chases You
Later You Chase the
bottles For ever.

***Buy Now!***

"Ganesh Ink"

Available: Rayal Bluc, Green,
Red and Blue Black
for your choice.

*Mfg:- Ganesh Ink Industries*
*Sole Distributors: M/s. Sagar Agencies*
*Karimnagar. (A. P.)*

VIJETHA

# క్యాటరాక్టు – చికిత్స

రచయిత:

డా. యం. రామసుందర్‌రావు.

జి. సి. ఐ. యం.

లెక్చరర్. అ. ల. ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల.

వరంగల్.

"సర్వస్యగాత్రస్యశిరః ప్రధానం సర్వేంద్రియాణాం నయనంప్రధానం"

అనినట్లు సమస్త శరీరమునందు శిరస్సెన్నూ సర్వేంద్రియములలో నేత్రమున్నూ ప్రాధానము. దృష్టి లేనిచో సమస్త ప్రపంచమూ శూన్యమైనట్లే భాసించును. నేత్రగోళాంతర్భాగమందలి రెటీనా (Retina)పై గల అత్యంత సూక్ష్మ కేంద్రమగు ఫోవియా సెంట్రాలిస్ (Fovea Centralis) అను బిందువుపై ఎంత పెద్ద వస్తువుయొక్కగానీ, ఎంత చిన్న వస్తువుయొక్కగానీ, రూపము కేంద్రీకరించ బడవలెను. ఇచ్చట ముద్రింపబడు సూక్ష్మ బింబమే మనస్సు ద్వారా నిజమైన ప్రమాణములో దృష్టి నాడి (optic Nerve) సహాయమున గ్రహించబడును. ఈ రీతిగా Retina పై వస్తువుల రూపములను కేంద్రీకరింప జేయుటకు నేత్రగోళమందలి అనేక. కేంద్రీకరణ సామర్థ్యముగల (Condensing media) అవయవముల గుండా వస్తువు నుండి వెడలిన కిరణములు ప్రయాణము చేయవలయును నేత్రాంతర్గతములగు ఈ కేంద్రీకరణావయవములు ఈ క్రింద పేర్కొనబడిన వరుసలో నుండును. బయటి నుండి లోపలికి 1) Cornea లేక స్వచ్ఛమండలము 2) Aerneus Humer లేక స్వచ్ఛజలము 3) Pupil లేక దృష్టి మండలము 4) Lens లేక మణి 5) Vitresns Humer లేక మేదో జలము వీనిలో 2.5 సంఖ్యలు గల అవయవములు ద్రవరూపమున వుండును 4వది అగు మణి అను అవయవము కేంద్రీకరణ మొనర్చు అవయవములలో అత్యంత ముఖ్యమైనది. దీని పారదర్శకత్వములో (Transparency) ఏ మాత్రము లోపమేర్పడినను దృష్టి గూడా లోపించును ఈ స్థితినే, అనగా Lens (మణి) యొక్క అపారదర్శకస్థితి (Opacity)నే క్యాటరాక్టు అందురు. ఆయుర్వేదమున ఈ వ్యాధిని కఫజ లింగనాశనము అనియూ. యూనానీలో మోతియాబింద్ అనియు, తెలుగు ప్రజల వాడుక భాషలో శుక్లము అనియందురు. Lens అను నవయవము కనుపాప (Pupil)కు వెనుక ద్వికుంభ కటకము (Biconvex Lens) యొక్క ఆకృతిని గలిగి Capsul అను ఒక కవచముచే కప్పబడి Suspensory Ligament అను స్నాయువుతో అటు నిటు కదలకుండా బంధింపబడి యుండును. ఈ Lens కు పారదర్శక శక్తి లోపించుట (Opacification–ఒపాసిఫికేషన్) అనగా Cataract (క్యాటరాక్టు) అను వ్యాధి కలుగుట అని గమనించవలయును. పారదర్శక శక్తి పూర్తిగా లోపించిన, రోగి పూర్తిగా గుడ్డి వాడగును.

ఈ వ్యాధి ఏర్పడుటకుగల కారణములను గూర్చి తెలిసికొనవలెననిన Lens యొక్క స్వరూపమును గూర్చి తెలిసికొనవలెను వస్తుస్వరూపమును తెలిసి కొన గలిగితేమేని మన మా వస్తువునందలి మార్పులను తేలికగా అవగాహన చేసికొనగలము.

## Lens లో నుండు పదార్థములు:-

1) Lens (మణి) అస్తరణ ధాతువు (Epithelium)తో చేయబడినది.

2) దీనియందు లవణములు (Salts) మరియు మాంసకృత్తులు (Proteins) యుండును

3) దీనియందు ముఖ్యముగా సోడియం (Natrum) పొటాషియం(Kaleum) మరియు క్యాలిష్యం (Calcium)అను ధాతువులుండును.

4) ఇందలి ప్రోటీనులు, యూగ్లోబిన్ (Euglobin) మరియు క్రిష్టలిన్ (Crystallin) అను పేర్లతో పిలవబడును

5) దీనికి రక్త ప్రసారముండదు. దీని పోషణ దీనియందుండు Vit. C. మరియు Glutathione అను పదార్థముల సహాకారముతో Autoxidation అను రసాయనిక క్రియ ద్వారా జరుగును.

ఈ క్రింది పరిస్థితులు క్యాటరాక్టును కలిగించవచ్చును.
1. క్యాటరాక్టు యొక్క ప్రారంభ దశలో, మణి లోనుండు fibres మధ్యలో గాని లేక మణి యొక్క కవచము లోపలి భాగమున గాని నీరు చేరుట 2) మణిలో స్వాభావికముగ నుండవలసిన క్యాల్షియం కన్న ఎక్కువ క్యాలిష్యం సంచయము నొందుట 3) మణిలో నుండు Proteins ఘనీభవించుట 4) గ్లుటా థయోన్ మరియు Vit. C. యొక్క లోపము

వైద్య శాస్త్రజ్ఞులు చాలకాలము నుండియు క్యాటారాక్టు యొక్క కారణములను గూర్చియు చికిత్సోపాయము ను గూర్చియు అనాదిగా, అనేక విధముల ప్రయత్నించుచున్నారు కాని నేటి వరకును క్యాటరాక్టును నివారించగల నమ్మకమైన ఔషధము నెవ్వరును కనుగొనజాలక పోవుట మన దురదృష్టము.

ఆయుర్వేద మహర్షులగు సుశ్రుతుడు మరియు వాగ్భటుడు అనేక అంజనముల నుల్లేఖించినను శస్త్రచికిత్సకే నెక్కువ ప్రాధాన్యత నిచ్చినారు. ఆయుర్వేద శాస్త్రమున లింగనాశ ప్రారంభ దశలో (దీనిని తిమిర వ్యాధి యందురు).

"లిహ్యాత్సదావాత్రిఫలాం సుచూర్ణితాం
ఘృతప్రగాఢాం తిమిరేఽథ పిత్తజే
సమీరజే తైలయుతాం కఫాత్మకే
మధుప్రగాఢాం విదధీత యుక్తితః" (భైషజ్య రత్నావళి)

అను శ్లోకములో త్రిఫలా చూర్ణమును సేవించవలయునని చెప్పబడినది. ఆధునిక శాస్త్రజ్ఞులు దీనియందుగల ఈవ్యాధిని హరించు సామర్థ్యముగల Active Principleను గ్రహించి క్యాటరాక్టుపై ప్రయోగించి చూడవలయును అటులనే హోమియోపతీ శాస్త్రజ్ఞులు దీని పొటెన్సీని తగువిధముగ తయారుచేసి ఈ వ్యాధిలో ప్రయోగించి చూడవలయును

ఇంకను ఆయుర్వేదములో నారికేళాంజనము, పునర్నవాద్యంజనము, రసాంజనము, చంద్రోదయవర్తి మొదలగు అనేక స్థానిక ఔషధములు వర్ణించబడినవి కాని ఈ ఔషధము లేవియును క్యాటరాక్టును చికిత్సించగల సామర్థ్యము నమ్మకముగ కలిగియున్నవని చెప్పజాలము. కావుననే ఆయుర్వేదమున దీనికి శస్త్రచికిత్స వర్ణించబడినది. దీనికి చేయబడు ఆయుర్వేదీయ శస్త్రచికిత్సను ఆధునికులు Posterior couching of lens అని అందురు.

ఇక అల్లోపతిలో ఈవ్యాధికి 1 అభిఘాతములు 2 మధుమేహము 3 కుష్ఠము 4 వార్ధక్యము 5 కోరియా అను వ్యాధులు 6 విషపదార్థములలో అతిస్థౌల్యము తగ్గించుటకై ఉపయోగించు Dinitrophenol అను ద్రవ్యము 7. తీక్ష్ణ కిరణములు 8. Glaucoma మరియు Iritis అను నేత్ర వ్యాధులు 9. మాతృగర్భమునందలి వికృతులు Congenital Cataract కారణములుగ వర్ణింపబడినవి.

పై కారణములు సంభవించకుండా నిరోధించిన యెడల క్యాటరాక్టును రాకుండా కొంత వరకు అరికట్టవచ్చును, కాని శాస్త్రజ్ఞుల ఆలోచన కందని ఇంకను అనేక కారణములు గలవు. అందు వల్లనే ఈ వ్యాధి నిరోధము గూడ ఆధునిక శాస్త్రమునకు దుష్కరమైనది. ఇక పై వ్యాధులవల్ల క్యాటరాక్టు ఏర్పడిన పిమ్మట ఆయా వ్యాధులను చికిత్సించినను క్యాటరాక్టు మాత్రము నయముకాదు. ఈ వ్యాధి చికిత్సలో గల మరియొక చిక్కు ఇది. ఇక వృద్ధాప్యమున కొందరిలో మాత్రమే సంభవించు (Senile Cataract) కు సరియైన కారణము ఇంత వరకును శాస్త్రజ్ఞులకు అంతు పట్టలేదు.

## Cataract ను గుర్తించుట ఎట్లు?

దృష్టి క్రమక్రమముగా సన్నగిల్లు చుండును ఈ వ్యాధి లేనప్పుడు మణి అను అవయవము పూర్తి పారదర్శకముగా నుండుటచే ఆ మణి కంటిలో ఉన్నేలేదేమో అని యనిపించును కాని అది అపారదర్శకముగా మారుట వల్లను, ఆ Lens లో Melanin అను రంజక ద్రవ్యము (Pigment) అధిక మగుటవల్లను తెలుపు గోధుమరంగు నలుపు మొదలగు భిన్న భిన్న వర్ణములు ఏర్పడును కంటిలో లైటు వేసి చూచినచో కనుపాపకు వెనుక భాగమున నుండు మణి అపారదర్శకముగాను, ఏదో వొక రంగుతోగూడినదిగను కన్పించును. ఈ క్యాటరాక్టు ఎంత ఎక్కువగా ముదిరినను పూర్తి దృష్టి మాత్రము నశించదు. కనీసము వెలుతురైనను రోగి

గుర్తించ గలిగియుండును. రోగి ఒక వేళ వెలుతురునైనను గుర్తించ లేకపోయిన యెడల రోగి క్యాటరాక్టుకు కలిగియున్నప్పటికిని అతనికి ఏర్పడిన ఈ అంధత్వము Optic nerve యొక్క క్రియారాహిత్యమువల్లగాని Glaucoma వల్ల గాని ఘటిల్లినదని గ్రహించవలెను. అనగా Operation ద్వారా గాని, మందుల ద్వారా గాని క్యాటరాక్టు చికిత్సించగలిగినను రోగికి చూపు రానేరాదని యర్థము.

## చికిత్స:-

ఆధునిక శాస్త్రజ్ఞులు అనేక ఔషధములను ఈ వ్యాధిపై ప్రయత్నించి ఫలితము పొందజాలక పోయిరి. పాశ్చాత్య నేత్ర వైద్యులగు Sir John Herbert Parsons గారు తమ Diseases of the Eye అను గ్రంధమున ఇట్లు వ్రాయుచున్నారు "No treatment by drugs etc.. has hither to proved to have any Significant effect up on the progress of un complicated Senile Cataract. Potassium iodied drops.........and so or have been tried but were not of any use.

అయినను ఈ క్రింది ఔషధములు ఈ వ్యాధి యొక్క అత్యంత ప్రారంభ దశలో పని చేయవచ్చును.

1) Potassium Iodide చుక్కలు కంటిలో 1 సం॥ వరకు వేయుట

2) *InJ.* Riboflovin

3) Vit. A. కాని ఫలితము అత్యంత అనుమానాస్పదము.

శస్త్రచికిత్స మాత్రము చాల సఫలవంతముగానున్నది 30 సం॥లలోపు వయసుగలవారిలో మణి పైనవుండు కవచమును Needling అనుOperatiou ద్వారా తొలగించినచో లోపలి మణి నేత్రమందుండు Acqu:ns Humor అను ద్రవ్యములో కరిగిపోయి దృష్టిని ప్రసాదించును. కావున Congenital Crtaractలో చాలా సులభముగ చేయుటకు వీలైన Needling అను Operation వల్ల ఫలితము లభించును.

ఇక 30 సం॥లు పైబడిన వారిలో మణిగాని, Capsuleగాని కరుగదు. కావున మణి మరియు Capsuleను నేత్రమునుండి బయటకు తీసివేయవలయును. దీనికి Extra Capsular and Intra Capsular Extraction of lens అను 2 రకములు (Operations) సునాయాసముగా చేయబడును. ఈ Operationల తర్వాత మణిగా బదులుగ కిరణముల కేంద్రీకరణమునకై + 10.00 Diopters + 16.00 Diopters మధ్యన రోగికి తగిన కంటి అద్దములను ఇవ్వవలయును.

ఇవియన్నియు ఎట్లున్నను ఎంత ప్రయాసపడియైనను వైద్యశాస్త్రజ్ఞులు ఈ వ్యాధికి తగిన ఔషధమును అన్వేషించుట ఎంతైనను అవసరము. హోమియో వైద్యములో. సినరేరియా మార్టిమా సక్కస్ ఔషధము కంటి లోనికి వాడుదు. ఈ క్రింది ఔషధములు ఉపయోగించిన కొంతవరకు సంతృప్తికరముగా ఫలితములు కనిపించుచున్నవి.

కాల్కేరియాఫ్లోర్ 6×-30:- ఇది ప్రధానమైన ఔషధము వ్యాధి ఏ పరిస్థితి యందు యున్నను దీనిని ఉపయోగించవచ్చును.


కోనియం:- ప్రమాదము జరుగుట వలన వచ్చిన దానిపై (అర్నికా. ఎమోనియం. కార్బ. కాస్టికం). నూతనముగా బయలుదేరు క్యాటరాక్టులపై పనిచేయును. (పల్సటిల్లా)

సైలిషియా:- చర్మ రోగములు అనుచుటవలన (సోరినం) పాదములకు అలవాటుగా పట్టు చెమట ఆనగారుటవలన.

కాస్టికం:- వ్యాధి త్వర త్వరగా పెరుగుచున్న (ప్లంబం. కాల్కే ఫాస్)

ఎమో. కార్బ. కాలీ కార్బ. నైట్రిక్ ఆసిడ్ (కుడి కన్ను). సల్ఫర్ (ఎడమ కన్ను). సేపియా (స్త్రీలలో) లైకోపోడియం సికేల్‌కర్. కార్బోఎనిమాలిస్ మందులు కూడా పనిచేయును


కన్నుల కాంతి
జీవన శాంతి
నేత్ర పరీక్షచేసి
కంటి అద్దములు
ఇవ్వబడును.



డాక్టర్. చకిలం దామోదర్,
నేత్ర వైద్యులు.

హెడ్ ఆఫీసు:
వరంగల్
ఫోను: 455

బ్రాంచి:
హనుమకొండ చౌరస్తా
ఫోను: 7263


Articles are accepted on the symposium "Homoeopathy- the challenge of the Modern world conditions" in Telugu or english for publication.

Editors.

శుభాకాంక్షలతో

Phone: 5 7 6 P. P.

# నవయుగ ప్రింటర్స్.

పార్ట్‌నర్: కె. జనార్ధన్.

శ్రీ దుర్గేశ్వరస్వామి దేవాలయం వీధి,

జయప్రకాశ్ నారాయణ రోడ్, వరంగల్.

ఫైన్ ఆర్ట్ కలర్ ప్రింటర్స్ అండ్ బైండర్స్,

రబ్బరుస్టాంపులు సకాలముగా చేసి

యివ్వగలము.

శుభా కాంక్షలతో

# చంద్రా హోమియో స్టోర్స్

స్వామి వివేకానందరోడ్ - వరంగల్-2

హోమియో, బయోకెమిక్ మందులు, పుస్తకములు

టోకుగాను చిల్లరకుగాను లభించును.

## వార్తా సంగ్రహములు:

1) [illegible] హోమియోపతి [illegible] రావుగార్లు [illegible].

2) [illegible] ఔషదమును [illegible].

---

Statement about ownership and particulars about news paper **Homoeo Jyothi** to be published in the first issue of every year, after last date of February.

**Form IV (See Rule 8)**

1. Place of Publication: **Warangal.**
2. Periodicity of Publication: **Quarterly.**
3. Printers name: **Dr. M. Vidyasagar.**
   Nationality: **Indian**
   Address: 12-338/3
   **Near chaman, Warangal-2.**
4. Publisher's name, Nationality, Address } -do-
5. Editor's name, Nationality, Address } Dr. M. Vidyasagar, Dr. K. M. Bhuma
6. Names & addresses of individuals who own the news paper partners are share-holders holding more than 1 percent of the total capital } M. Vidyasagar

I. M. Vidyasagar here by declare that the particulars given are true to the best of my knowledge.

S/d. M. Vidya Sagar.
Publisher

---

Edited, printed & Published by M. VIDYASAGAR, and Printed at: Navayuga Printing Press, J. P. N Road, Warangal–2. (A. P.)

Bhandari

*Stands for Everything*

BEST IN

# HOMOEOPATHY

Insist on

Homoeopathic & Biochemic
Medicines

Manufactured by

**Bhandari Homoeopathic Laboratories**
**Faridabad**

## SOLE DISTRIBUTORS

# L. R. BHANDARI & SONS,

CHOWK DARYA GANJ,
DELHI-6.

Phones: 273505 & 273958.

HOMOEOPATHIC BOOKS A SPECIALITY.

A name that counts

## Ramakrishna Pharmaceuticals

*Manufacturers of*

Homoeopathic & Biochemic Medicines

Globules of BEST quality

Elixir Alfalfa – General Tonic

Arnica Hair Oil – Hair Tonic
with a difference

Babivit – Children Tonic of
PROVED MERIT

Byco – Biochemic Combinations
(Tablets Nos. 1 to 28)
for all common ailments

Calendula Ointment – for CUTS
and WOUNDS

Available with your nearest Homoeopatnic Chemist or write to:

## Ramakrishna Homeo Stores

Importers from U. S A, Germany & Holland.
434, Mahipathram Road
H Y D E R A B A D – 500001.

Branch: Park Road, Vijayawada-1.